విజయవాడ • ఆదివారం
8 ఏప్రిల్ 2018

www.andhrajyothy.com

# భావ వ్యక్తీకరణ పెంపొందించుకోవాలి

- ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కొండయ్య

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 7: విద్యార్థులు భావవ్యక్తీకరణను పెంపొందించుకోవాలని కేతనకొండ ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఎం.ఎం.కొండయ్య తెలిపారు. శనివారం కళాశాల ప్రాంగణంలో టెక్ మహీంద్ర, టాటా టీసీఎస్, హెచ్‌సీఎల్, హెచ్‌డీఎఫ్‌సీ, కొటక్ మహీంద్ర, కార్వే, సాయి ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రతిభ గల విద్యార్థులను ఎంపిక చేసి నియామకపత్రాలు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాల్లో చదివిన విద్యార్థులకు మంచి జీతం ఉద్యోగాలు వచ్చే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులు మార్కులు కోసం కాకుండా నైపుణ్యంపై దృష్టి సారించినట్లయితే ఉద్యోగ అవకాశాలు త్వరగా పొందవచ్చునని తెలిపారు. గతంలో మాదిరిగా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు ఉద్యోగాలకు వెళ్లాల్సిన అవసరం లేదని మన నవ్యాంధ్ర రాజధాని అమరావతిలోనే అనేక కంపెనీలు వస్తున్నాయని తెలిపారు. ప్రతిభ గల విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు భావవ్యక్తీకరణ నైపుణ్యం అవసరం

**కేతనకొండ(ఇబ్రహీంపట్నంగ్రామీణం), న్యూస్‌టుడే:** విద్యార్థులు తమ విద్యార్హతకు తోడుగా భావవ్యక్తీకరణ నైపుణ్యాన్ని పెంచుకొని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆర్కే కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ అన్నారు. గత వారం కళాశాలలో నిర్వహించిన వివిధ కంపెనీల ప్రాంగణ ఎంపిక పరీక్షల్లో అర్హత సాధించిన ఇంజినీరింగ్ విద్యార్థులకు నియామక పత్రాల అందజేసే కార్యక్రమాన్ని కళాశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మార్కుల సాధనకే అధిక ప్రాధాన్యం ఇస్తూ భావవ్యక్తీకరణపై ఆసక్తి చూపడం లేదన్నారు. నేటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలో విద్యార్హతలతో పాటు భావవ్యక్తీకరణ ముఖ్యమన్నారు. ఉపాధి లభించిన విద్యార్థులు కూడా తమ నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు పదును పెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపస్ ఇంటర్వ్యూలో 100 మందికి ఉద్యోగాలు




**నియామకపత్రాలు అందజేస్తున్న దృశ్యం**

కేతనకొండ(ఇబ్రహీంపట్నం): ఆర్కే ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో నూరుశాతం విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ కె.రామకృష్ణయ్య శనివారం తెలిపారు. వివిధ కంపెనీల ప్రతినిధులు 100మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. ఆకర్షణీయమైన వేతనంతో తక్షణమే ఆయా కంపెనీల్లో చేరేందుకు నియామకపత్రాలు అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల చైర్మన్ ఎం.ఎం.కొండయ్య, కార్యదర్శి ఎం.మహేంద్రనాథ్ అభినందించారు.




ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపాల్ రామకృష్ణయ్య

# ప్లేస్‌మెంట్ ఇంటర్వ్యూలో విద్యార్థుల ఎంపిక

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 7: విద్యార్థుల చక్కగా చదివితే ఉద్యోగాలు మెండుగా లభిస్తాయని, ఆ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆర్కే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఎం కొండయ్య అన్నారు. మండలంలోని కేతనకొండ గ్రామంలోని కళాశాలలో శనివారం 2017-18 సంవత్సరం ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులకు ప్లేస్‌మెంట్ కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ రామకృష్ణయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొండయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది ప్లేస్‌మెంట్ 100 శాతం సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మహేంద్రనాథ్ పాల్గొన్నారు. అనంతరం ఉద్యోగ ధృవీకరణ పత్రాలను విద్యార్థులకు అందజేశారు.

# ఆర్కే కళాశాలలో విద్యార్థులకు నూరు శాతం మందికి ఉద్యోగాలు



**విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న కంపెనీల ప్రతినిధులు**

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 7 (ప్రభన్యూస్) : కేతనకొండ ఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాలలో 17-18 సంవత్సరాల వయస్సులో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్ధులకు నూరు శాతం ఉద్యోగాలు లభించాయి. వివిధ కంపెనీలలో ప్రముఖమైన టెక్‌మోవా, టెక్‌టైకాన్, టెక్ మహేంద్ర, హెచ్‌జీఎస్, టాటా బీఎస్‌ఎస్, హెచ్‌డీఎఫ్ బ్యాంక్, కొటక్‌మహేంద్ర, కార్‌వె తదితర కంపెనీలలలో ఉద్యోగాలు సాదించారు. ఈసందర్భంగా కలాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణయ్య , సె క్ర ట్రీ మహేంద్రనాద్‌లు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఈ ఏడాది 100 శాతం ప్లేస్‌మెంట్ సాధించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈవిధమైన ఫలితాలు సాదించడానికి కృషి చేసిన వారందరిని అభినందించారు. ఇంటర్వ్యూలలో ఎంపికయిన విద్యార్ధులకు ప్రిన్సిపాల్ రామకృష్ణయ్య చేతుల మీదుగా ఉద్యోగనియామక ప త్రాలను అందజేశారు. రాబోయేకాలంలో అమరావతి రాజధానిలో నూతనంగా ఏర్పాటు చేయబోయే వివిధ కంపెనీలలో ఉద్యోగాల సాధనకు మెరుగైన నైపుణ్యాలను సాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలాశాల టీపీవో ఏ మురళీకృష్ణ వివిధ విభాగాల అదిపతులు, భోదన, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్.కె.ఇంజనీరింగ్ కళాశాలలో 100 శాతం ప్రాంగణ ఎంపికలు

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

కేతనకొండలోని ఆర్.కె.ఇంజనీరింగ్ కళాశాలలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు నిర్వహించిన ప్రాం గణ ఎంపికలో 100 శాతం ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రామకృష్ణయ్య తెలిపారు.బి.టెక్ 2017-18 చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు టెక్మావా,టెక్‌టైకాన్, టెక్ మహేంద్ర,హెచ్.జి.ఎస్,టాటా బిఎస్ఎస్,ఎఇజిఐస్,రిక్సన్ ఇన్ఫోటెక్, హెచ్.డి.ఎఫ్.సి,కోటక్ మహేంద్ర బాంక్,నివృత్ సొల్యూషన్స్,కార్వే,శ్రీసాయి ఇన్‌ప్రా కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిం చాయి.ఈ ఇంటర్వ్యూలలె కళాశాలలో




విద్యార్థులకు నియామకపత్రాలు అందచేస్తున్న ప్రిన్సిపాల్ డా.కె. రామ కృష్ణయ్య

4వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులందరూ ఎంపిక య్యారు.వారికి ఆయా కంపెనీలు నియామక పత్రాలను ప్రిన్సిపాల్ చేతులమీదుగా అందచేశా యి.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎం.ఎం.కొండయ్య,డైరెక్టర్ డా.ఎం. మహేంద్ర నాథ్, టి.పి. ఓ ఎ.మురళీకృష్ణ,వివిధ విభాగాల అధిపతులు విద్యార్థులను అభినందించారు.

# క్యాంపస్ సెలక్షన్స్‌లో సత్తా చాటిన ఆర్ కె కాలేజ్ విద్యార్థులు




ఇబ్రహీంపట్నం సూర్యమేజర్‌న్యూస్ :-ఆర్ కే కాలేజ్ 2017-18 విద్యాసంవత్సరంలో ఫైనలీయర్ చదువుతున్న విద్యార్థులకు శనివారం నాడు క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ క్యాంపస్ సెలక్షన్స్ లో టెక్ మహేంద్ర,కార్వే,టెక్ ట్రైకాన్,హెచ్‌జియస్,టాటా బియస్ యస్,శ్రీసాయి ఇన్‌ఫ్రా డవలప్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, హెచ్ డి యఫ్ సి బ్యాంక్,కోటక్‌మహేంద్ర బ్యాంక్ లాంటి ప్రముఖ కంపెనీలు ఇంటర్వ్యూస్ నిర్వహించారు. వీటిలో ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలను అందచేసారు. ఈసంధర్భంగా కాలేజి చైర్మన్ కొండయ్య, సెక్రటరి డా:మహేంద్రనాథ్ యం మాట్లాడుతు ఆర్కే కాలేజ్ ఫైనలియర్ విద్యార్థులు 100%ప్లేస్ మెంట్స్ సాధించుట గర్వంగ ఉందన్నారు. రాబోయే కాలంలో ఆర్కే కాలేజి విద్యార్థులు నూటికి నూరు శాతం ఉద్యోగాలు సాధించే విధంగ కృషిచేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామకృష్ణ, కళాశాల టిపిఓ మురళికృష్ణ మరియు భోధన సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య కృష్ణ జిల్లా
Sun, 08 April 2018
epaper.suryaa.com//c/27722417